# దొంగ పోలీస్ దౌర్జన్యాలను ఎండగట్టాల్సిన సమయం వచ్చింది

## - వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్

- కాంగ్రెస్ అంటేనే దండుపాళ్యం బ్యాచ్.. ఒక్క తప్పు ఓటుతో రెండేళ్లుగా గోసపడుతున్నాం.
- హామీల పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ మోసం
- 'కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి
- ఓటు ఆగడానికి కాంగ్రెస్. నాయకులు వస్తే కర్రతి సూకొని వెనకాల సంపుడు సంపాలే.









**వర్ధన్నపేట/ఫిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త);**

కాంగ్రెస్ అంటేనే దండుపాళ్యం బ్యాచ్ అని ,ఒక్క తప్పు ఓటుతో రెండేళ్లుగా గోసపడుతున్నాంమని మాజీ మంత్రి కే టి ఆర్ ఆర్ అన్నారు. ఆదివారం వర్ధన్నపేట పట్టణం లో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా హాజరైన కెటిఆర్ కు వర్ధన్నపేట బి ఆర్ ఎస్ శ్రేణులు భారీసంఖ్యలో హాజరై ఘనంగా స్వాగతం పలికారు. యువత బైక్ ర్యాలీ, డీజే మోతలతో, కళాకారుల ఆటపాటలు, మహిళలు తెలంగాణ బోనాల తో జై బి ఆర్ ఎస్ జై కే సి ఆర్, జై కే టి ఆర్ అంటూ కారు గుర్తు పై ఓటువేసి 12కౌన్సిలర్ లను గెలిపించుకొంటామని నినాదాలతో హోరెత్తించారు. జేసిబి సహాయంతో గజమాల తెప్పించి కేటీఆర్ కు వేశారు. వర్ధన్నపేట అంబేద్కర్ సెట్ మొత్తం చుట్టు పక్కల ప్రాంతాల్లో జన సంద్రంగా మారింది. అంబేద్కర్ స్టాచ్, బిల్డింగ్స్, రోడ్డు మీద

బారి సంఖ్యలో హాజరైన ప్రజలను చూసి బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులే హవాకు చెందారు. ఒక్క రోజు ముందు మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ మూడు కార్నర్ మీటింగ్స్ వర్ధన్నపేట మున్సిపాలిటీ లో ఏర్పాటు చెయ్యగా ఇంత ప్రజానీకం హాజరు కాకపోవడం విశేషం. మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో కెటిఆర్ ప్రచారాణికి ఇతమితంలో ప్రజలు హాజరు కావడం పై మున్సిపాలిటీ ప్రజలు పూర్తి స్థాయిలో బి ఆర్ ఎస్ వైపు ఉన్నారా..? నిజంగా కారు పార్టీ చైర్మన్ పీఠం అవరోధింస్తుందా అంటూ చర్చించుకుంటున్నారు. కెటిఆర్ ప్రచార రథంపై మాట్లాడుతూ ఉంటే, యువత సెల్ఫీ ఫోటోస్ తో తనతో చేతిలో చేయి కలపడానికి ప్రచార రథం మీదకు క్యూలైన్ కట్టారు. అంత మంది, ఇంత ప్రజానికాన్ని చూసి తన దగ్గరకు వచ్చిన ప్రజలతో ఆప్యాయంగా పలకరించి సెల్ఫీల ఫోటోస్ దిగారు. తాను మాట్లాడుతూన్న సమయంలో వింటున్న ప్రజానీకం జై తెలంగాణ జై కే సి ఆర్ అంటూ

పునకలతో ఊగిపోయారు. కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి తప్పు చేశామని, ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో 12వార్డ్ ల్లో కారు గుర్తు పై ఓటువేసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కానుకగా ఇస్తామని హామిచ్చారు. సభకు హాజరైన ప్రజలను చూసి కెటిఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిలువునా వంచిస్తోందని. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క తప్పు ఓటు వేసినందుకు తెలంగాణ సమాజం గత రెండేళ్లుగా గోస పడుతోందన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే ఆడవాళ్ల మెడలో పుస్తెల తాడు దొంగతనం చేసే దండుపాళ్యం బ్యాచ్ అన్నారు. ఇటువంటి దొంగల ముఠాను నమ్మొద్దు అని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ 420 హామీల పేరుతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు ఏ ఒక్కటీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. పెళ్లి చేసుకున్న ఆడబిడ్డలకు ఇస్తామన్న తులం బంగారం జాడ లేదని ఎద్దేవా చేశారు. 4,000 రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి ముసలివాళ్లను ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్‌లో రావాల్సిన రైతుబంధు ఫిబ్రవరి వచ్చినా ఇంకా ఖాతాల్లో జమ కాలేదని, సకాలంలో యూరియా కూడా అందించలేని అసమర్థ ప్రభుత్వం ఇదని విమర్శించారు.

ఆడబిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరెలు, ముస్లిం సోదరులకు ఇచ్చే రంజాన్ తోఫా వంటి సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం అటకెక్కించిందని దుయ్యబట్టారు.

వచ్చే 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ వాళు పంపిణీ చేసే పైసలు తీసుకోని. ఓటు మాత్రం కారు గుర్తుకే వెయ్యాలని విజ్ఞప్తి చేశారు. వర్ధన్నపేట అభివృద్ధి చెందాలన్నా, మీ హక్కులు కాపాడబడాలన్నా బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. దొంగ పోలీస్ దౌర్జన్యాలను ఎండగట్టాల్సిన సమయం వచ్చిందని, రేవంత్ రెడ్డి అహంకారానికి ఈ ఎన్నికల ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గాని ఆదర్శవంతంగా అభి వృద్ధి చెయ్యాలంటే మళ్ళీ కే సి ఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని గుర్తు చేశారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రతి ఓటరు కారు గుర్తు పై ఓటువేసి అదిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ కెసిఆర్ సర్కార్ లో 300కోట్లతో వర్ధన్నపేట ను అభి వృద్ధి చేయడం జరిగిందని

తెలిపారు. తాను చేసిన ప్రతి పని కళ్ళముందు కనిపిస్తుందని గుర్తు చేశారు. 100 పడకల ఆసుపత్రి పేరుతో డ్రామాలు ఆపాలని చెప్పారు. ఓటు వేసేముందు ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

వర్ధన్నపేటలో నిర్వహించిన భారీ రోడ్ షో సక్సెస్... కెటిఆర్ రాకతో వర్ధన్నపేట నియోజకవర్గం గులాబీ మయంగా మారింది, ర్యాలీకి జనాలు బారి సంఖ్యలో హాజరై కే సి ఆర్, కెటిఆర్ పై ఉన్న అభిమానాని చాటుకొన్నారు. గులాబీ పార్టీ నేతలు కూడా ఊహించని విధంగా ఈ కార్యక్రమానికి హాజరు కావడం అంతుచిక్కని ప్రశ్నలకు తావిస్తుంది. పోలీస్ బందోబస్త్ సూపర్... కే టి ఆర్ ర్యాలీ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం లో ఎలాంటి అవాంఛ నియ్య ఘటనలు జరుగకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటించారూ. ఈ కార్యక్రమం మొదలుకొని పూర్తిగ ఐపోయవరకు పోలీసులు తమ డ్యూటీలను సక్రమంగా నిర్వహించారు. స్థానిక ఎస్సై సాయిబాబు, రాజు సి ఐ శ్రీనివాస్ తమ సిబ్బంది తో కలిసి ట్రాఫిక్ జామ్ లేకుండా వాహనాలకు, ప్రజలకు ఎలాంటి ఇబందులేకుండా విధుల్లో తమ చకచ్యకని ప్రదర్శించారు. హాజరైన ప్రజలు సైతం పోలీసుల తీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు, మునిసిపాలిటీ 12మంది అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.







### మరణించిన మిత్రుడి కుటుంబానికి అండగా

## 2000-2001 బ్యాచ్ విద్యార్థులు





**వర్ధన్నపేట/ ఫిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త):**


స్నేహం అంటే కేవలం కలిసి చదువుకోవడం మాత్రమే కాదు, కష్టాల్లో తోడుండటమని నిరూపించారు నల్లబెల్లి జెడ్పీహెచ్ఎస్ 2000-2001 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థులు. వివరాల్లోకి వెళ్తేఉప్పరపల్లి గ్రామానికి చెందిన మడిపల్లి రాజు ఈ నెల 30/01/2026న గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఆయన మరణం కుటుంబంలో తీరని లోటును మిగిల్చింది. ఈ విషయం తెలుసుకున్న ఆయన పాఠశాల మిత్రులు నల్లబెల్లి, ఉప్పరపల్లి, కొంకపాక గ్రామాలకు చెందిన వారు అందరూ ఏకమై, రాజు పిల్లల భవిష్యత్తు కోసం తమ వంతు సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మిత్రులందరూ కలిసి సేకరించిన 35 వేల రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. పిల్లల చదువుకు ఈ మొత్తం ఎంతో కొంత ఆసరాగా ఉంటుందని వారు ఆకాంక్షించారు. చనిపోయిన మిత్రుడి పట్ల వారు చూపిన ఈ మానవత్వాన్ని స్థానికులు, గ్రామస్తులు ఎంతో అభినందిస్తున్నారు.మిత్రుడు లేకపోయినా, అతని కుటుంబానికి మేమున్నాం అనే భరోసా కల్పించిన 2000-2001 బ్యాచ్ మిత్రులందరికీ మృతుని బంధువులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

### మామునూరులో అంగరంగ వైభవంగా

# చిన్నారి ఆవేశ్య శారీ ఫంక్షన్

### హాజరైన గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు





**మామునూరు/ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ వార్త:**

పీ.ఎం. శ్రీ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు కలకోట్ల వైష్ణవి-వికాస్ దంపతుల కుమార్తె కలకోట్ల ఆవేశ్య శారీ ఫంక్షన్ (ఓణీల పండుగ) వేడుకలు ఆదివారం వారి స్వగ్రామమైన మామునూరులో అత్యంత వైభవంగా జరిగాయి. బంధుమిత్రులు, ఆత్మీయుల సమక్షంలో ఈ వేడుక కన్నుల పండువగా సాగింది. ఈ శుభకార్యానికి పర్వతగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు హాజరై చిన్నారి ఆవేశ్యకు నూతన వస్త్రాలను బహుకరించి, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, కమిటీ సభ్యులు బిర్రు కరుణాకర్, జన్ను కుమారస్వామి, చిర్ర యాకోబ్, నమిండ్ల రాజు. వైష్ణవి-వికాస్ కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారికి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

### కేటీఆర్ ప్రజలను బుద్ధి తెచ్చుకోవాలనడం

# మీ అహంకారానికి నిదర్శనం

### కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కుల్ల యాకాంతం

**వర్ధన్నపేట/ ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ వార్త);** కేటీఆర్ ప్రజలను బుద్ధి తెచ్చుకోవాలనడం మీ అహంకారానికి నిదర్శన మని కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కుల్ల యాకాంతం అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రచారానికి హాజరైనా మాజీ మంత్రి కే టి ఆర్ వ్యాఖ్యలను తప్పుబడుతూ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కుల్ల యాకాంతం ఒక ప్రకటన విడుదల చేశారు. బి,ఆర్ ఎస్ పార్టీ, 10 ఏళ్ల పాలనలో ప్రజలను వంచించినందుకు గత అసెంబ్లీ ఎన్నికల్లోనే ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని, అయినా బీఆర్ఎస్ నేతల్లో అహంకారం తగ్గలేదన్నారు. గడిచిన 10 ఏళ్లలో పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టించలేని కేటీఆర్, మున్సిపల్ మంత్రిగా వర్ధన్నపేటకు ఎన్ని నిధులు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పాలనలో



నిరుద్యోగులు కన్నీరు పెట్టారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 70 వేల ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు, గత 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న గ్రూప్-1 ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిందని గుర్తు చేశారు. వరి వేస్తే ఉరి అని గతంలో రైతులను బెదిరించిన చరిత్ర బీఆర్ఎస్‌ది అని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు సన్న వడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తూ అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. గతంలో ప్రజలు వద్దంటున్నా తండాలను మున్సిపాలిటీలో కలిపి అన్యాయం చేసింది బీఆర్ఎస్ నేతలేనని, ఇప్పుడు ఓటమి భయంతో తండాలను వేరు చేస్తామంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చొరవతో తండాల సమస్యకు పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు.